



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :136 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత
# పాత్ర కీలకం

- మత్తుతో అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నాం
- మత్తుతో స్నేహం వద్దు.. మత్తు మన శత్రువు
- యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- విద్యా క్రీడా రంగాల్లో రాణించాలి
- తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈరోజు (మంగళవారం) నషా ముక్త్ భారత్ అభియాన్‌పై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పోలీసు కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నషా ముక్త్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

2లో






### జనగణన పద్ధతిపై రాహుల్, ఖర్గే
## నిరసన.. ప్రధాని మోదీకి సుదీర్ఘ లేఖ

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఈరోజు (మంగళవారం) ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.

2



### జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు
## సుప్రీంకోర్టులో ఊరట

జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 2లో..



### తరుణ్ తేజ్‌పాల్ రెండు
## వారాల్లో లొంగిపోవాలి: సుప్రీంకోర్టు

సహోద్యోగినిపై లైంగికదాడి కేసులో తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది.

### రాహుల్ గాంధీ ఒక చైనా రోబో:
## బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర



2

చైనా రోబోలతో భారత్ తలపడాల్సి రావొచ్చన్న కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి, ఎంపీ సంబిత్ పాత్ర స్పందించారు. రాహుల్ గాంధీయే ఒక చైనా రోబో అని విమర్శించారు. కాంగ్రెస్‌ది చైనా మైండ్‌సెట్ అని ఎద్దేవా చేశారు. ఒలింపిక్ విజేత ఉసేన్ బోల్ట్ రికార్డును తమ రోబో అధిగమించిందని ఇటీవల ఓ చైనా కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో ఎంపీ మనిశ్ తివారీ చేసిన పోస్టుపై ఎంపీ సంబిత్ పాత్ర ఈ మేరకు స్పందించారు. చైనా రోబోల పరుగు గురించి న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన కథనాన్ని షేర్ చేస్తూ ఎంపీ మనీష్ తివారీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత్ జాగ్రత్తగా ఉండకపోతే వాస్తవాధీన రేఖ వద్ద మనం చైనా ఆర్మీకి చెందిన రోబోలతో తలపడాల్సి ఉంటుంది.

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే
## దిక్కులేదు.. విదేశీ విద్యంటే నమ్మేదెలా



2

కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కు లేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు.



2

### కొత్త తరానికి బాధ్యతలు
## అప్పగించాల్సిన సమయం వచ్చింది

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఇకపై గతంలో మాదిరిగా తాను ఎక్కువగా పని చేయలేనని, కొత్త తరానికి అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.



2

### వన మహోత్సవం లక్ష్యాలను
## నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ సిఐపై సస్పెన్షన్ వేటు

**జూబ్లీహిల్స్:**



హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ సిఐ ముత్తుయాదవ్ పై సస్పెన్షన్ వేటు పడింది. మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంలో సిఐ అలసత్వం వహించినందుకు చర్యలు తీసుకున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం చేయడంతో పాటు సుమంత్ ను పట్టుకోవడంలో నిర్లక్ష్యం వహించినందుకు సిఐని హైదరాబాద్ సిపి సస్పెండ్ చేశారు.

# జనగణన పద్ధతిపై రాహుల్, ఖర్గే నిరసన.. ప్రధాని మోదీకి సుదీర్ఘ లేఖ

**ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి**

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఈరోజు (మంగళవారం) ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' (ాదీజ) అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' (ఐతీశీజూ-ఎశీఓఅ ాఱఅర) విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు.

# కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చింది.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ..

**ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి**

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఇకపై గతంలో మాదిరిగా తాను ఎక్కువగా పని చేయలేనని, కొత్త తరానికి అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు.మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి**

జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయోధ్యలో విరాళాల చోరీకి సంబంధించిన వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చినందుకే తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అభిషేక్ ఉపాధ్యాయ్ ఆరోపించారు. ఈ మేరకు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.తనపై తప్పుడు ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. అభిషేక్ ఉపాధ్యాయ్ అరెస్ట్‌ను నిలువరిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# తరుణ్ తేజ్‌పాల్ రెండు వారాల్లో లొంగిపోవాలి: సుప్రీంకోర్టు

**ఇంటర్‌నెట్ డెస్క్:**

సహోద్యోగినిపై లైంగికదాడి కేసులో తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తరుణ్ తేజ్‌పాల్ రెండు వారాల్లో లొంగిపోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. శిక్షపై అప్పీల్‌ను తర్వాత విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 22వ తేదీలోగా సరెండర్ సర్టిఫికెట్ కోర్టులో సబ్‌మిట్ చేయాలని ఆదేశించింది. మెరిట్ ఆధారంగా తదుపరి విచారణ చేపడతామని కోర్టు పేర్కొంది.

**కేసు వివరాలు..**

2013 నవంబర్ నెలలో గోవాలోని ఓ విలాసవంతమైన హోటల్‌లో జరిగిన 'థింక్ ఫెస్ట్' ఈవెంట్ సందర్భంగా లిఫ్ట్‌లో జూనియర్ సహోద్యోగినిపై లైంగికదాడికి పాల్పడిన కేసులో తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టు దోషిగా తేల్చింది. ఐదేళ్ల క్రితం తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ గోవా సెషన్స్ కోర్టు వెలువరించిన తీర్పును బాంబే హైకోర్టు కొట్టివేసింది. ఆయనకు పదేళ్ల కఠిన జైలు శిక్ష, రూ.10.21 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై తేజ్‌పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగళవారం తేజ్‌పాల్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ అలోక్ అరాధే విచారణ జరిపారు. శిక్షపై అప్పీల్‌ను తర్వాత విచారిస్తామని, రెండు వారాల్లో లొంగిపోవాలని తరుణ్ తేజ్‌పాల్‌ను ఆదేశించారు.

# నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

**మత్తుతో అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నాం**

**మత్తుతో స్నేహం వద్దు.. మత్తు మన శత్రువు**

**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**విద్యా క్రీడా రంగాల్లో రాణించాలి**

**తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

**నిజామాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**





నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈరోజు (మంగళవారం) నషా ముక్త్ భారత్ అభియాన్‌పై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పోలీసు కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నషా ముక్త్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

**నేటి యువతలో మత్తు పదార్థాల వాడకం పెరిగింది: ఎంపీ అరవింద్**

నేటి యువతలో మత్తు పదార్థాల వాడకం పెరిగిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. మత్తుతో అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నాం అవుతున్నాయని తెలిపారు. ఆరోగ్యాలు కూడా పాడవుతున్నాయని చెప్పారు. మత్తుతో స్నేహం వద్దని.. మత్తు మన శత్రువని తెలిపారు. యువత డ్రగ్స్‌కు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. తెలంగాణను డ్రగ్స్ రహిత ప్రాంతంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ ఒక చైనా రోబో: బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర

**ఇంటర్నెట్ డెస్క్:న్యూస్‌వార్ ప్రతినిధి**

చైనా రోబోలతో భారత్ తలపడాల్సి రావొచ్చన్న కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి, ఎంపీ సంబిత్ పాత్ర స్పందించారు. రాహుల్ గాంధీయే ఒక చైనా రోబో అని విమర్శించారు. కాంగ్రెస్‌ది చైనా మైండ్‌సెట్ అని ఎద్దేవా చేశారు. ఒలింపిక్ విజేత ఉసేన్ బోల్ట్ రికార్డును తమ రోబో అధిగమించిందని ఇటీవల ఓ చైనా కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో ఎంపీ మనిశ్ తివారీ చేసిన పోస్టుపై ఎంపీ సంబిత్ పాత్ర ఈ మేరకు స్పందించారు.చైనా రోబోల పరుగు గురించి న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన కథనాన్ని షేర్ చేస్తూ ఎంపీ మనీష్ తివారీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత్ జాగ్రత్తగా ఉండకపోతే వాస్తవాధీన రేఖ వద్ద మనం చైనా ఆర్మీకి చెందిన రోబోలతో తలపడాల్సి ఉంటుంది. చైనా అద్భుత రీతిలో మనుషులను పోలిన రోబోలను తయారు చేస్తోంది. కాబట్టి ప్రగతిపథంలో దూసుకుపోతున్నామంటూ జబ్బలు చరుచుకునే మనం వాస్తవంగా ఏ స్థితిలో ఉన్నామో ఒకసారి చెక్ చేసుకోవాలి. ఎంత వెనబడ్డామో తెలుసుకోవాలి. 67 కీలక సాంకేతికతల్లో చైనా ఇప్పటికే అమెరికాను అధిగమించింది' అని మనీష్ తివారీ అన్నారు.ఈ పోస్టుపై సంబిత్ పాత్ర ఘాటుగా స్పందించారు. 'ముందు మనం వాస్తవాధీన రేఖ వద్ద కాంగ్రెస్ మైండ్‌సెట్‌తో పోరాడాలి. ఢోక్లామ్ ఉద్రిక్తతల సందర్భంగా చైనా పంచన ముందు కనిపించింది వారే! చైనా వాళ్లు మన ఆర్మీని కొట్టారని రాహుల్ గాంధీ అప్పట్లో అన్నారు. అసలు రాహుల్ గాంధీనే చైనా రోబో. ముందు మనం ఆయన మైండ్‌సెట్‌పై పోరాడాలి' అని విమర్శించారు.ఇక ఉసేన్ బోల్ట్ రికార్డును బద్దలు కొట్టిన హ్యూమనాయిడ్ రోబోను చైనాకు చెందిన యూనీట్రీ కంపెనీ రూపొందించింది. తమ రోబో ఒక సూపర్‌మ్యాన్ అని చెప్పుకుంది. గంటకు 45.6 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకోగలదని పేర్కొంది. అంతేకాకుండా, ఈ రోబో నిలబడ్డ చోటునుంచే రెండు మీటర్ల ఎత్తు వరకూ ఎగరగలదని పేర్కొంది. తమ రోబో ఘనత గురించి యూనీట్రీ ఘనంగా ప్రకటించుకున్నప్పటికీ దాని సామర్థ్యాలను స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన సంస్థలు ఇంకా సమీక్షించాల్సి ఉంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదు.. విదేశీ విద్యంటే నమ్మేదెలా: బండి సంజయ్

**హైదరాబాద్,**

కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు.'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటి? ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.హామీలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దుతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.



# వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.

**ప్రతి మొక్కను సంరక్షించాలి..**

మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

**హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలి..**

పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చీవీమీ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశించారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

**ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..**

ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# హైదరాబాద్‌లో 11 మంది నకిలీ డాక్టర్లు అరెస్ట్

**హైదరాబాద్:**



నకిలీ ధృవపత్రాతతో వైద్యులుగా చలామణి అవుతోన్న 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# 'స్కూల్ ఠీక్ కరో'

# ఇక్కడ ఎప్పుడు?

సమస్య ఏమంటే అన్నీ అందరికీ తెలిసి కూడా ఏమీ చేయకపోవటం. ప్రభుత్వాలు చేయకపోవటానికి కారణం ప్రభుత్వ రంగ విద్యను బుద్ధి పూర్వకంగా బలహీనపరచి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించటమనే బలమైన విమర్శ ఉండటం తెలిసిందే. మామూలుగానైతే ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో, సంక్షేమ వ్యవస్థలో అట్లా జరగకూడ దు. కాని జరగటానికి రెండు కారణాలున్నాయన్నది విమర్శకుల అభిప్రాయం. ఒకటి, పార్టీలలోని పెద్దలు పలువురు స్వయంగా విద్యా వ్యాపారంలో ఉన్నందున, లేదా ఆ వ్యాపారుల నుంచి విరాళాలు అందుతున్నందు న, వారికి లాభం కలిగేందుకు ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తున్నారన్నది. రెండు, పై తరగతుల వారి పిల్లలకు మంచి చదువులు లభించి వారు మంచి ఉద్యోగాలలోకి వెళ్లి, సాధారణ ప్రజల పిల్లలు మామూలు పనుల్లో తమ సేవలు చేయాలనే దురుద్దేశంతోనే ఈ పని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నారనేది. ప్రభుత్వసేవలను ఉపయోగించడం కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆరంభించిన 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం అనేక రాష్ట్రాలలో సంచలనం సృష్టించి మంచి ఫలితాలనివ్వటం కూడా కనిపిస్తున్నది. ఈ కార్యక్రమం తెలంగాణలో ఎప్పుడు కానున్నది? సిజెపి తమ కార్యవర్గం ఏర్పాటులో భాగంగా తెలంగాణ సహా దక్షిణాది అంతటికీ ఒక్క ఇంఛార్జ్‌ను నియమించింది. ఆ సంస్థ జాతీయ స్థాయి నాయకురాలు నేహా బోరా ఇక్కడ పర్యటించి వెళ్లారు. దీనంతటికి ముందు హైదరాబాద్‌కు చెందిన వేర్వేరు యూనివర్శిటీల విద్యార్థులు జంతర్ మంతర్ ఆందోళనలో పాల్గొన్నారు. వారితో సంబంధం లేకుండా కూడా కొందరు వెళ్లి వచ్చారు. యూనివర్శిటీల విద్యార్థులైతే ఒక ఫోన్ నంబర్ ప్రకటించి, ఎవరైనా సిజెపిలో చేరదలచుకుంటే మిస్డ్ కాల్ ఇవ్వవలసిందిగా కోరారు. ఇదంతా చెప్పటం ఎందుకంటే, సిజెపికి సంబంధించి రాష్ట్రంలో ఒక వాతావరణం అంటూ ఏర్పడుతున్నది. అటువంటి స్థితిలో 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం ఇక్కడ మొదలయ్యేది ఎప్పుడనే ప్రశ్న సహజంగానే కలుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుకోవలసిన విషయాలు కొన్నున్నాయి. నిజానికి తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని చర్చించుకోవలసిన అవసరం సిజెపి రంగ ప్రవేశంతోనే కలగవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ప్రభుత్వ పాఠశాలలు తగినన్ని లేకపోవటం, ఉన్నవి కూడా మూతపడుతుండటం, వేల సంఖ్యలో మరి కొన్ని మూసివేయగలమనే ప్రభుత్వ బాధ్యుల ప్రకటనలు, పాఠశాలల్లో కనీస వసతుల లేమి, టీచర్ల కొరత, పుస్తకాలూ, యూనిఫారాలూ సకాలంలో అందకపోవటం, తరగతి గదులు తగినన్ని లేకపోవటం, లైబ్రరీలూ, లేబరేటరీల అధ్వాన స్థితి, శిథిలావస్థలో భవనాలు, అధ్యాపకులకు తగు బోధనా నైపుణ్యాలు లేకపోవటం, నాసి రకం భోజనాలు ఇటువంటి పరిస్థితులలో డ్రాపవుట్లు గణనీయంగా ఉండటం, పైఅధికారులు పర్యవేక్షించకపోవటం వంటి సమస్యలు ఎప్పటి నుంచో ఉన్నవే, అందరికీ తెలిసినవే. ఈ పరిస్థితులకు ఒక ముఖ్య కారణం విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు అతి తక్కువ కావటమన్నది కూడా తెలిసిందే. ( ఏమంటే అన్నీ అందరికీ తెలిసి కూడా ఏమీ చేయకపోవటం. ప్రభుత్వాలు చేయకపోవటానికి కారణం ప్రభుత్వ రంగ విద్యను బుద్ధి పూర్వకంగా బలహీనపరచి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించటమనే బలమైన విమర్శ ఉండటం తెలిసిందే. మామూలుగానైతే ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో, సంక్షేమ వ్యవస్థలో అట్లా జరగకూడదు. కాని జరగటానికి రెండు కారణాలున్నాయన్నది విమర్శకుల అభిప్రాయం. ఒకటి, పార్టీలలోని పెద్దలు పలువురు స్వయంగా విద్యా వ్యాపారంలో ఉన్నందున, లేదా ఆ వ్యాపారుల నుంచి విరాళాలు అందుతున్నందున, వారికి లాభం కలిగేందుకు ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తున్నారన్నది. రెండు, పై తరగతుల వారి పిల్లలకు మంచి చదువులు లభించి వారు మంచి ఉద్యోగాలలోకి వెళ్లి, సాధారణ ప్రజల పిల్లలు మామూలు పనుల్లో తమ సేవలు చేయాలనే దురుద్దేశంతోనే ఈ పని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నారనేది. చాశ్రీంశీ =ఖుఃు – అంతరిక్ష రంగంలో అంకుర సంస్థల శకం ఈ విమర్శలలోని వాస్తవాలెట్లున్నా అంతిమ విశ్లేషణలో కనిపిస్తున్నది మాత్రం ఇదే. దశాబ్దాలు గడుస్తున్నా పైన పేర్కొన్న దృశ్యం యథాతథంగా కొనసాగుతూనే ఉంది. ఇవన్నీ మాట్లాడుకున్న మీదట ఇప్పుడొక ముఖ్యమైన ప్రశ్న వేసుకోవాలి. పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పుడు అది మారటం కోసం ఇక్కడి వేర్వేరు వర్గాలు చేస్తూ వస్తున్నదేమిటి? ఇప్పుడు ఉన్నట్లుండి ఒక కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం కోసం ఎదురు చూడటం నిజంగా అవసరమా? ఇంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో గాని, ఇపుడు తెలంగాణలో గాని అనేక విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పేరెంట్స్ కమిటీలు, విద్యా పరిరక్షణ సంస్థలు, యువజన సంఘా లు, మేధావుల బృందాలు, పేదల కోసం అంకితమయామనే వామపక్షాల అనుబంధ సంఘాలు కలిపి అసంఖ్యాకంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులేమిటో వీరందరికీ తెలుసు. అందువల్ల సాధారణ ప్రజలకు కలుగుతున్న నష్టాలు కూడా తెలిసినవే. కాని చేస్తున్నదేమిటి? రాజకీయవార్తలు మరియు విశ్లేషణలను అనుసరించడం ఇదిగాక మరి కొందరి గురించి మాట్లాడుకోవాలి. పైన చెప్పుకున్న వేర్వేరు సంఘాలలో బడుగు బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రత్యేకంగా చాటి చెప్పుకునేవి కూడా ఉన్నాయి. అవే వర్గాలకు చెందిన మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపిలు, స్థానిక సంస్థలకు ఎన్నికయ్యే బాధ్యులున్నారు. ఈ వర్గాలకు చెందిన పాఠశాల ఉపాధ్యాయులు, కాలేజీ లెక్చరర్లు, యూనివర్శిటీల ప్రొఫెసర్లున్నారు. అందరినీ కలిపితే వేలకు వేలుంటారు. కొన్ని లక్షలున్నా ఆశ్చర్యమక్కర లేదు. వీరంతా చేస్తున్నదేమిటి? తమ వర్గాలకు చెందిన గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇన్నిన్ని సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు వీరికి ఎటువంటి బాధ్యత ఉండనక్కర లేదా? ఎంతసేపూ తమ జీతభత్యాలు, పే కమిషన్లు, ప్రమోషన్లు, బదిలీలు, ఇతర సౌకర్యాల గురించిన మాటలు, సమ్మెలు, ధర్నాలకు మాత్రమే పరిమితం కావాలా? తాము స్వయంగా పాఠాలు చెప్తున్న పాఠశాలల పరిస్థితి గురించి వారు ఎప్పుడైనా తమ కాన్ఫరెన్స్‌లలో మాట్లాడటం, ప్రభుత్వానికి ఇచ్చే విజ్ఞాపన పత్రాలలో పేర్కొనటం జరిగిందేమో తెలియదు. ఆ పని చేస్తే అది క్రమశిక్షణకు విరుద్ధమవుతుందేమో కూడా తెలియదు. మనకు కనిపిస్తున్నది మాత్రం వీరు ఇటువంటి విషయాల పట్ల ఎటువంటి ఆసక్తి చూపకపోటం. ఎందుకీ కపట ధోరణి? వీరితో పాటు పైన పేర్కొన్న వివిధ వర్గాలన్నింటి దారుణ వైఫల్యం, దశాబ్దాల వైఫల్యం కారణంగానే ఇప్పుడు అకస్మాత్తుగా కాక్రోచ్ జనతా పార్టీ పేరిట ఒక తోకచుక్క దూసుకు రావలసిన పరిస్థితి ఏర్పడింది. వీరందరి ఉమ్మడి వైఫల్యాలు సృష్టించిన శూన్యంలోకి అది ప్రవేశిస్తున్నది. ఆ సంస్థ నిర్వాహకులంతా సామాన్యమైన యువతీ యువకులు. ఎటువంటి రాజకీయ, లేదా ఉద్యమ నేపథ్యాలు లేనివారు. ఒకరిద్దరు తప్ప. నీట్ ప్రశ్న పత్రం లీక్ విషయమై జరిగిన ఆందోళన విజయంతమైన వెనుక, వారి దృష్టి అకస్మాత్తుగా ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లగా, ఆగస్టు 15 నాడు ప్రారంభించిన 'స్కూల్ ఠీక్ కరో' ఆందోళనకు వస్తున్న స్పందనలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అనగా, పరిస్థితులు అంత దారుణంగా ఉన్నాయి. ఇక్కడ అక్కడ అని గాక అన్ని రాష్ట్రాలలో. అందుకే ఎండుగడ్డికి అగ్గిపుల్ల అంటించినట్లు మారుతున్నది పరిస్థితి. ఆన్‌లైన్కోర్సులలో చేరడం చూస్తూ చూస్తూండగానే. మొదటి వారం రోజులలోనే ఇది కనిపిస్తున్నప్పుడు మునుముందు ఇంకా ఎట్టుండవచ్చునో అనిపిస్తున్నది. సిజెపి నిర్వాహకులు చెప్పింది తమ కార్యకర్తలు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి సర్వే చేయగలరని. ఒక వైపు ఆ పని జరుగుతుండగానే మరొక వైపున గల పరిణామాలను గమనించండి. జంతర్ మంతర్ ఆందోళనలో తమ ప్రాంతాల నుంచి వెళ్లి పాల్గొన్న యువతీ యువకులు, ఆ కార్యక్రమం వార్తలు చూసిన వారు, సిజెపి కార్యకర్తలు తమ గ్రామాలకు రాకముందే స్వయంగా చొరవ తీసుకుని తమ గ్రామాలలో స్కూళ్లను సర్వే చేస్తున్నారు. అంతకు మించిన విశేషం, చిన్న చిన్న పిల్లలు క్లాసుల నుంచి బయటకు తమంతట తామే వచ్చి పాఠశాల అధికారులను, ప్రభుత్వాధికారులను వసతుల గురించి, బోధనల గురించి తీవ్ర స్వరాలతో ప్రశ్నిస్తున్నారు.

# ఆయుధాలు సమకూర్చుకుంటున్న పాకిస్థాన్

## ఇస్లామిక్ కూటమితో బలోపేతం అయ్యేలా ప్రణాళికలు

## టర్కీ నుంచి ఆయుధాలు సేకరిస్తున్నట్లు అనుమానాలు

## మక్కా ఒప్పందలోకి ఇరాన్‌కు ఆహ్వానం

**న్యూఢిల్లీ,**

ఆపరేషన్ సిందూర్ తరవాత పాకిస్తాన్ తీరు అనుమానాస్పదంగా ఉంది. అంతర్జాతీయంగా ఇస్లామిక్ కూటమితో బలోపేతం అయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. మొత్తంగా పాకిస్తాన్ ఏదో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా. ..అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ టర్కీ నుంచి భారీగా ఆయుధాలు దిగుమతి చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్‌లో కీలక వైమానిక స్థావరమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌కు టర్కీ సైనిక విమానాల రాకపోకలు పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా సీ-130 హెర్క్యులెస్ విమానాలు రావల్పిండిలోని నూర్ ఖాన్, కరాచీలోని మసూర్ వైమానిక స్థావరాలకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆగస్టు 19 నుంచి 21 వరకు టర్కీకి చెందిన ఎ-130 విమానాలు పాకిస్తాన్‌కు వచ్చి వెళ్లాయి. దీనిని భారత నిఘా వర్గాలు అసాధారణ పరిణామంగా గుర్తించింది. ఈ విమానాల ద్వారా పాకిస్తాన్ డ్రోన్లు, డ్రోన్ సంబంధిత పరికరాలు, ఇతర సైనిక సామాగ్రి తరలించి ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇదే కాకుండా చైనా నుంచి కూడా భారీగా ఆయుధాల దిగుమతి జరుగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ పొందిందనే వాదన కూడా ఉంది. అయితే, ఈ ఆయుధాలు లేదా డ్రోన్ల సరఫరాపై పాకిస్తాన్ లేదా టర్కీ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. అయితే, టర్కీ డ్రోన్లపై పాక్ ఎప్పటి నుంచో ఆసక్తి చూపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ టర్కీ డ్రోన్లను భారత్‌పై వాడింది. వీటన్నింటిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇప్పటికే బైరక్టర్ టీబీ2 డ్రోన్లు పాక్ వద్ద ఉన్నాయి. గతంలో భారత్ తో సైనిక ఘర్షణ సమయంలో టర్కీ తన డ్రోన్ ఆపరేటర్లను కూడా పాకిస్తాన్‌లో మోహరించింది. ప్రస్తుతం పాక్ తన మానవరహిత వైమానిక సామర్థ్యాలను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఎక్కువసేపు గాల్లో



ఉండగల డ్రోన్లు, లాయిటరింగ్ మ్యునిషన్ వంటి వ్యవస్థల్ని సమకూర్చుకుంటోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఘర్షణల వేళ పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియే 'మక్కా సమష్టి రక్షణ ఒప్పందం' కుదుర్చుకున్నాయి. ఇంకా పలు దేశాలు ఈ మక్కా ఒప్పందం లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందంలో చేరాలని ఇరాన్ కు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. తమకు అందిన ఆహ్వానం పై సమీక్ష జరుపుతున్నామని, ఇది టెహ్రాన్‌కు దక్కిన విజయమని ఇరాన్ కీలకనేత మెహ్దీ రహీమీ పేర్కొన్నట్లు పశ్చిమాసియాలోని మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఇరాన్ విదేశాంగశాఖ ఈ ఆహ్వానాన్ని ధ్రువీకరించాల్సి ఉంది. సౌదీ అరేబియాకు ఇరాన్ అనుబంధ గ్రూప్ హూతీలకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. అలాంటప్పుడు ఇరాన్‌కు ఈ ఆహ్వానం వెళ్లి ఉంటుందా..? అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. అణ్వస్త్ర దేశమైన పాకిస్థాన్, నాటో సభ్య దేశమైన తుర్కియే, చమురు నిల్వలతో సుసంపన్నమైన సౌదీ అరేబియా మధ్య జరిగిన సంయుక్త రక్షణ ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా చర్చల్లో నిలిచింది. నాటో కూటమి మాదిరిగానే 'సభ్య దేశాల్లో ఏ ఒక్కదానిపై దాడి జరిగినా అది తమందరిపై జరిగిన దాడిగా మిగిలినవి భావిస్తాయి' అనే నిబంధనను ఈ ఒప్పందంలో చేర్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి మొత్తం పశ్చిమాసియాలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. ఈ ప్రాంత దేశాలు అమెరికా రక్షణ ఛత్రం నుంచి క్రమంగా బయటకు రావాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే ఇరాన్ ఈ ఒప్పందంలో చేరితే.. హూతీలపైనే దాడులు చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ ఆహ్వానం ఏమేరకు ఫలిస్తుందో చూడాలి.

# మహారాష్ట్రలో మరో వైద్యుడిపై దాడి కలకలం

## రోగిని పరీక్షస్తుండగా కుమారుడి దాడి

**ముంబై,**

మహారాష్ట్రలో వైద్యుడిపై దాడి మరోసారి కలకలం రేపింది. థానేలోని కల్యాణ్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో రోగిని పరీక్షిస్తున్న వైద్యుడిపై అతని కుమారుడు దాడికి పాల్పడ్డాడు. డాక్టర్‌ను దుర్భాషలాడుతూ కొట్టడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల ఓ మహిళా వైద్యురాలితో పాటు ఆస్పత్రి సిబ్బందిపై శివసేన కార్పొరేటర్ రమేశ్, అతని అనుచరులు దాడికి పాల్పడటం తెలిసిందే. ఆ దాడి సంచలనం సృష్టించిన కొన్ని రోజులకే తాజాగా మరో ఘటన జరగడంపై వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో దేశ్‌ముఖ్ అనే రోగిని ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ యోగేంద్ర జైస్వాల్ పరీక్షిస్తున్నారు. అతని పక్కటెముకకు గాయం కావడంతో చికిత్సా విధానం, బ్యాండేజ్ ఎలా వేయాలి, మందులు ఎలా వాడాలనే విషయాలను జైస్వాల్ వివరిస్తున్నారు. ఈ సమయంలో రోగి కుమారుడు ఒకే ప్రశ్నను పదేపదే అడుగుతూ అభ్యంతరకర భాషను ఉపయోగించాడు. దీనిపై డాక్టర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో 'నువ్వేమైనా పెద్ద డాక్టరువా?' అంటూ రోగి కుమారుడు ప్రశ్నించినట్లు జైస్వాల్ వెల్లడించారు. అనంతరం బయటకు వెళ్లి తనను దూషించాడని, తాను అభ్యంతరం చెప్పడంతో తిరిగి వచ్చి దాడి చేశాడని ఆరోపించారు. తనపై దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని ఇంకా అరెస్టు చేయలేదు. ఇటీవలే డొంబివ్లిలోనూ ఓ వైద్యురాలిపై దాడి ఘటన కలకలం రేపింది. కల్యాణ్-డొంబివ్లి ప్రాంతానికి చెందిన శివసేన కార్పొరేటర్ రమేశ్.. ఓ మహిళా వైద్యురాలిపై దాడి చేయడం సంచలనమైంది. కార్పొరేటర్, ఆయన అనుచరులు ఆస్పత్రి సిబ్బందిపైనా దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, వరుస దాడులతో వైద్యుల్లో ఆందోళన నెలకొంది. తమకు భద్రత కల్పించాలని, దాడులకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వైద్యులు, సిబ్బంది కోరుతున్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

## పవిత్రోత్సవాలతో మరింత వైభవంగా తిరుమల

**తిరుమల,**

తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. మరోవైపు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం

## అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు

## ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి

## దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల

## ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**నూజివీడు,**

మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్న్‌కా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్‌కా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్‌పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..." రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రాడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టు ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## శ్రీ శివ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణ అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య ఎన్నిక




**చౌటుప్పల్ ఆగస్టు 25 (న్యూస్ వార్)**

శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణ అంశంలో భాగంగా ఈరోజు దేవస్థానం ఆవరణలో ధర్మకర్తల మండలి సభ్యులు మరియు దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. చౌటుప్పల పట్టణంలో పురాతన శివాలయంగా పేరుగాంచిన శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం పునః వ్యవస్థీకరణ చేయవలసిందిగా ధర్మకర్తల మండలి మరియు దేవస్థాన కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా దేవస్థాన ధర్మకర్త బడుగు లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ దేవస్థాన పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు ధర్మకర్తలకు మరియు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ దేవస్థాన పూర్ణ నిర్మాణం అందరి భాగస్వామ్యంతో పూర్తి చేస్తాను అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్,గోశిక బాలాజీ, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్, శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి బడుగు సుజాత నరసింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు పెద్ది కృష్ణ, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి,బడుగు శ్రీరాములు,గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ,గుర్రం పాండురంగం,గోశిక నరసింహ పాల్గొన్నారు.

## చండూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**చండూర్ ఆగస్టు 25 (న్యూస్ వార్ )**

చండూరు మార్కెట్ యార్డ్ గోదాములో నిలువచేసిన ధాన్యం మాయమైన కేసులో చండూరు ఆర్యవైశ్య సంఘం నాయకుడు తేలుకుంట్ల జానయ్యను సూత్రధారిగా చూపిస్తూ కొన్ని మీడియా ఛానల్లు కథనాలను ప్రసారం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు చండూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాటర్ ట్యాంక్ సెంటర్లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ దాన్యం మాయమైన కేసులో ఎలాంటి ప్రమేయం లేని తేలుకుంట్ల జానయ్య పై కొన్ని మీడియా ఛానల్ అనవసర దుష్ప్రచారాన్ని చేస్తున్నాయని. రాజకీయంగా ఎదుగుతున్న తమ నాయకుడి పై ఈ రకంగా దుష్ప్రచారం చేయడం వెనక రాజకీయ కోణం ఉన్నట్లుగా అనుమానం కలుగుతుందని కాబట్టి పోలీసులు స్పందించి అసలైన ధాన్యం దొంగలని పట్టుకోవాలని కోరుతూ అనవసరంగా ఆర్యవైశ్య నాయకుడైన జానయ్య పై మీడియా



కథనాలు ప్రసారం చేసిన మీడియా సంస్థల పై చర్య తీసుకోవాలని కోరుతూ నల్లగొండ డిఎస్పి కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలియజేశారు. ధర్నా అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయంపై సత్వరమే విచారణ చేసి అసలు దోషులను గుర్తించి నిజా నిజాలను నిగ్గు తేల్చాలని. ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, సముద్రాల వెంకన్న, తాడిశెట్టి గంగాధర్, మంచుకొండ సంజయ్ కుమార్, తడకమళ్ళ శ్రీధర్, కర్నాటి శ్రీనివాస్, తాడిశెట్టి వెంకన్న, బిక్కుమల్ల విశ్వనాథం, మిర్యాల అశోక్, తాడిశెట్టి సంతోష్, మిర్యాల శ్రీనివాస్ గంగిశెట్టి శ్రీనివాస్, దాచేపల్లి సంపత్ మొదలైన వారు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా వనమహోత్సవం

**చౌటుప్పల్ ఆగస్టు 25 (న్యూస్ వార్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చౌటుప్పల పట్టణంలో ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని 13వ వార్డు జయభూమి వెంచర్ లోని 10% ల్యాండ్‌లో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. మొక్కలు నాటుదాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే ప్రధాన నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించడానికి, రాబోయే తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి చెట్లు నాటడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణంలో 30% అడవి ప్రాంతం ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పై



ఉందని తెలియజేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, నాటిన ప్రతి ఒక్క మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, మొక్కలు నాటే పనిని విద్యార్థులు అందరూ అలవాటు చేసుకోవాలని, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ కుమార్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత మన పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు కోసనం.రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, పాక చిరంజీవి, పిల్లల మర్రి మధుసూదన్, కో–ఆప్షన్ సభ్యులు పస్తం . గంగారాములు,నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, మేనేజర్ అంజయ్య, ఫారెస్ట్ అధికారీ మెహరాజ్,శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, ఐరా పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ బి. మమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు జయభూమి వెంచర్ కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఫార్మ్ పాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దేవలమ్మనాగారం సర్పంచ్



**చౌటుప్పల్ ఆగస్టు 25 (న్యూస్ వార్ )**

ప్రభుత్వం ద్వారా తలపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా దేవలమ్మ నాగారం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మ్ పాండ్ కు సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మ్ పాండ్ నిర్మాణాలవల్ల రైతులకు మేలు జరుగుతుందని, రైతులు తమ పొలాల వద్ద నీటి నిల్వలను పెంచుకోవడానికి ఫార్మ్ పాండ్ ఉపయుక్తంగా ఉంటుందని, భూగర్భ జలాల నీటిమట్టం పెరిగి బోర్లలో నీటి కొడత లేకుండా ఉంటుందని తద్వారా పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉందన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఫార్మ్ పాండ్ నిర్మించుకునేందుకు ఉత్సాహం చూపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా పాఠశాల కామారెడ్డిలోనే ఏర్పాటు చేయాలి

**కామారెడ్డి ఆగస్టు 25 (న్యూస్ వార్)**

నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్




పాఠశాల, ఏటిసి (అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్)లను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలోనే ఏర్పాటు చేయాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, జిల్లా అధ్యక్షుడు వినయ్ టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కంబాల లక్ష్మణ్ యాదవ్, ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు రవాణా, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా కేంద్రంలోనే ఈ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో వాటి లక్ష్యం దెబ్బతింటుందని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో విద్యాసంస్థల ఏర్పాటుకు డిగ్రీ కళాశాల భూములు రిజిస్ట్రేషన్ కాలేదని, ఇప్పుడు కళాశాల పేరు మీద భూములు ఉన్నప్పటికీ, దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయని వారు తెలిపారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి ఆగస్టు 25 (న్యూస్ వార్)**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత వనమహోత్సవంలో భాగంగా, జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర, స్వయంగా మొక్కలునాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని గాలి కాలుష్యాన్ని నివారించటం మొక్కల పెంపుదల వల్లనే సాధ్యమైతుందని, అన్నారు. ప్రకృతిని కాపాడుకుంటేనే వాతావరణ సమతోల్యత ఏర్పడుతుందని తెలియజేశారు.



## జిల్లా ఎస్పీతో భేటీ అయిన కామారెడ్డి పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం సభ్యులు

**కామారెడ్డి ఆగస్టు 25 (న్యూస్ వార్)**




నూతనంగా ఎన్నికైన కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ సభ్యులు అధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మిలాద్ ఉల్ నబి సందర్భంగా పోలీస్ అధికారులతో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్

**కామారెడ్డి ఆగస్టు 25 (న్యూస్ వార్)**

రేపు జరగబోయే మిలాద్–ఉన్–నబీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగికుండా తగు చర్యలకై జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్ ట్రాఫిక్ మరియు రాజన్న జోన్–××× డీఐజీ సన్‌ప్రీత్ సింగ్. కరీంనగర్, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి,మెదక్ జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మిలాద్ ఉల్ నబి పండుగ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ర్యాలీల నిర్వహణ, రూట్ మ్యాప్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.



## దేవలమ్మ నాగారం గ్రామంలో వన మహోత్సవం

చౌటుప్పల్ ఆగస్టు 25 (న్యూస్ వార్ )

దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, గ్రామంలో ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమైన రోజులలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,